

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 19 | ఆగస్టు | 2025 | పేజీలు : 16


# దంచి కొట్టిన వాన



- చెరువును తలపిస్తున్న రోడ్లు
- పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు
- నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు
- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

మంగపేట, ఆగస్టు 18, సూర్య (మేజర్ న్యూస్): ములుగు జిల్లా, మంగపేట మండలంలో సోమవారం వర్షం దంచి కొట్టడంతో లోతట్టు ప్రాంతాలు మొత్తం నీట మునిగాయి. సుమారు 12 గంటల పాటు నాన్ స్టాప్ గా వర్షం కురవడంతో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు పూర్తిగా నిండిపోయాయి. దీనితో గోదావరి నీటి మట్టం మిగతా 2లో..



## ప్రజలు స్వీయ నియంత్రణ పాటించాలి

వాగులు,వంకల ప్రవాహం ఎక్కువగా ఉంటే బయటకు రాకండి

వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి సీతక్క



తాడ్వాయి ఆగస్టు 18మేజర్ న్యూస్ సూర్య : వరద ముంపు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని మేడారం ,జంపన్నవాగు, ఊరట్టం,తూముల వాగు  వరద ప్రవాహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరో రెండు మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు ఉన్నందున మిగతా 2లో..



## కోటగుళ్లలో ఘనంగా నందీశ్వరుని 2వ వార్షికోత్సవం

గణపేశ్వరునికి నందీశ్వరుడి కి రుద్రాభిషేకం

స్వామివారికి బిల్వార్చన

2 లో






## పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్ద లతో గణేష్ నవ రాత్రులు జరుపుకుందాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



సూర్య హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ సూర్య: పోలీసులు సూచిం చిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్దలతో గణేష్ నవ రాత్రులను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ నిర్వాహకులకు తెలిపారు. రాబోవు వినాయక మిగతా 4లో..









## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, ఆగస్టు 18 మేజర్ న్యూస్ సూర్య: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. బహుజన ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన, ప్రజల కోసం పోరాడిన నేతగా పేరుగాంచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు ఈనాటి సమాజానికి మార్గదర్శకాలు కావాలని, ఆయన చూపిన ధైర్యం, తెగువ, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని , వారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. మన పూర్వీకుల జీవన పద్ధతుల్ని, కృషిని ప్రతిబింబించే ఈ వృత్తులను మరువకుండా, తదుపరి తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, గౌడ సంఘ నాయకులు గట్టు రమేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ గౌడ్, రాందాస్ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, చిర్ర రాజు గౌడ్, డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ గౌడ్, గట్టు రమేష్ గౌడ్, కోలా రాజేష్ కుమార్ గౌడ్,అనంతల రమేష్ గౌడు, సుధాకర్ గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దంచి కొట్టిన వాన

మొదటి పేజీ తరువాయి..

గంట గంటకి పెరిగింది. గంపోనిగూడెంలోని రైతు వేదిక, బారీ వర్షం కారణంగా నీట మునిపోవడమే కాకుండా పెట్రోల్ పంపు, గ్రోమోర్ దుకాణం వెనుక ఉన్న పంట పోలాలు సైతం జలమయం కావడంతో బాధిత రైతులు లబో దిబో మంటున్నారు. ప్రధాన రహదారిపై నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహన దారులకు అవస్థలు తప్ప లేదు. మంగపేటలో 19 సెంటీ మీటర్ల వర్ష పాతం నమోదు అయినట్టు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు.

**-ఇండ్లలోకి చేరిన వరద నీరు**

బారీ వర్షం కారణంగా కమలాపురం ఇందిరా కాలనీలో ఎర్ర వాగు పొంగడంతో ఇండ్లలోకి నీరు చేరి ఆ కాలనీ వాసులు నానా అవస్థలు పడ్డారు. నీటి ప్రవాహం కారణంగా తమ ఇండ్లలో ఉన్న సామాగ్రి సైతం నీళ్లలో కొట్టుకొని పోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా రమణక్కపేటలోని చర్చి కాలనీలో పలువురి ఇండ్లు వరద నీటితో మునిపోగా అధికారులు ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు.

**ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**

-భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లు నీట మునగడంతో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. నీట మునిగిన బాధిత కుటుంబాలకు పునరా వాస కేంద్రాలు ఏర్పాటు చేసి వసతులు కల్పించారు. మండలంలోని ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు రావొద్దని తహసీల్దార్



తోట రవీందర్, ఎస్ ఐ టివిఆర్ సూరి ఎంపిడిఓ భద్రు హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క**

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ప్రజలు స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో చేపల వేటకు వెళ్ళొద్దని హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజలు స్వీయ నియంత్రణ పాటించాలి

మొదటి పేజీ తరువాయి..

ములుగు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థలో ఉన్న ఇల్లును వదిలేసి దగ్గరలో ఉన్న సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అన్నారు. రైతులు,ప్రజలు,చాపల వేటకు వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజలకు ఏ ఇబ్బందీ అయిన స్థానిక మండల అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ





కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్,నయాబ్ తాహసిల్దార్ సురేష్ బాబు, తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,ఐ బి డి సదయ్య, మాజీ మండల అధ్యక్షు అనంతరెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్,సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ ,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్,మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్,మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు రవీందర్ ,పాక రాజేందర్,యువజన నాయకులు గంట సాయి రెడ్డి,చేర్ప నేతాజీ,గజ్జల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఘనంగా నందీశ్వరుని 2వ వార్షికోత్సవం

### గణపేశ్వరునికి నందీశ్వరుడి కి రుద్రాభిషేకం

### స్వామివారికి బిల్వార్చన

### శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో

### భారీగా తరలివచ్చిన భక్తులు

గణపురం రూరల్ ఆగస్టు 18 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం చివరి సోమవారం నందీశ్వరుని రెండవ వార్షికోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ లు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. 2023 ఆగస్టు 18 న నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతుల ఆధ్వర్యంలో నందీశ్వరుని ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించి రెండు



సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం రెండవ వార్షికోత్సవం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వరునికి రుద్రాభిషేకం త్రివేణి సంగమం జలాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసం చివరి



సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి నందీశ్వరుని వార్షికోత్సవంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు. ఆలయంలో నందీశ్వరుని ప్రతిష్టించిన నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని





నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన 185 వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు అందించిన వినతులపై కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖ అధికారులను వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతూ వినతులను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి వినతులను పెండింగ్ లో ఉంచకుండా త్వరగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తదితర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

### ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18,మేజర్ న్యూస్ (సూర్య): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. మహబూబా





బాద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన చికిత్స పొందుతున్న పేషెంట్లతో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, విష జ్వరాలు, తదితర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా వైద్య సేవలు అందించాలని, ప్రధాన ఆస్పత్రిలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పేషెంట్లకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. విభాగాల వారీగా షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రిలో అత్యవసర సేవలతో పాటు కావలసిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, డిఐసిఈ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, సబ్ సెంటర్స్ వారిగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీరాజ్, మున్సిపల్, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, ఉన్నారు.





# వేగవంతం గా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం

### జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్


### బల్దియా ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం

### వివిధ విభాగాలకు సంబంధించి 81 దరఖాస్తుల స్వీకరణ



వరంగల్ టౌన్, ఆగస్టు 18, మేజర్ న్యూస్ సూర్య: వేగవంతం గా ప్రజావాణి ఫిర్యాదుల కు పరిష్కారం చూపాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని సందర్భాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు..ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా , సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాల్ రావు, హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు

# బారీ వర్షం.. నీటమునిగిన పంట పొలాలు రైతులకు అపార నష్టం



మల్హార్, ఆగష్టు 18 మేజర్ న్యూస్ సూర్య : మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు వరి పొలాలు నీటమునిగగా పత్తి చేనుల్లో నీరు నిలిచి రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలో గత నాలుగు రోజులుగా కూరుస్తున్న వర్షాలతో చెరువులు నిండు కుండల మారాయి. వాగులు, వంకలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. మానేరు సైతం ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. మానేరు పరివాహక ప్రాంతంలో మల్లారం, తాడిచర్ల, వల్లెంకుంట, కొండంపేట. తదతర గ్రామాల్లో ఉన్న రైతుల కరెంటు మోటార్లు నీటమునిగాయి. చెరువుల కింద ఉన్నా పంట పొలాల్లో సైతం నీరు ఉధృతంగా పెరిగి మునిగిపోతున్నాయి. దీంతో వరి నాట్లు వేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. మిర్చి నారుపోసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వరి,పత్తి,మిర్చి, కూరగాయలు సాగు చేస్తున్న రైతుల పంటలు నీట మునిగాయి. ఖరీఫ్ సీజన్ నుంచి అడపాదడపా కురిసిన వర్షాలకు పంటలు సాగు చేసిన రైతులు బారీగా కురుస్తున్న వర్షాలకు పత్తి చేనుల్లో నీరు నిలిచి ఎరుపురంగు మారే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వేలాది పెట్టుబడులు పెట్టి నాట్లు వేసిన వరి సాగు రైతులు పంట నష్టం వాటిల్లిందని తెలిపుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను
## భావితరాలకు తెలిసేలా కృషి చేయాలి
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ సూర్య: బహుజన నాయకుడు, పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను భావితరాలకు తెలిసేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలను బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ విచ్చేసి బి.సి.అధికారులు, బి.సి. కుల సంఘాలు, ఇతర కుల సంఘ నాయకులతో కలిసి సర్దార్ పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లా కవులు, కళాకారులకు నిలయమని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర రచించి భావితరాలకు పుస్తక రూపంలో అందించాలన్నారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, బిసి కుల సంఘ ప్రతినిధులు ఇతర కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్ధ లతో
## గణేష్ నవ రాత్రులు జరుపుకుందాం

మొదటి పేజీ తరువాయి..

చవితి పండుగను పురస్కరించుకొని ట్రై సిటీ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండ డంతో ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధన లపై పోలీస్ పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని తెలిపారు. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని,మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని , షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలని తెలిపారు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలని ,గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియ మించాలన్నారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని తెలిపారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు సూచించారు.

# రైతులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
### యూరియా కొరతపై మంత్రి సమీక్ష





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18,మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో యూరియా కొరత, ఎరువుల లభ్యతపై సీఎస్ రామక్రిష్ణ రావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయశాఖ సంచాలకులు గోపితో కలిసి హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు.రాష్ట్రం లోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, పరిశ్రమల శాఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.రాష్ట్రంలో ప్రస్తుత యూరియా పరిస్థితులపై మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల్లో యూరియా సరఫరా పరిస్థితులను అధికారులు మంత్రికి తెలియపరిచారు. రైతులు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన చర్యలను దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎప్రిల్ లో 1.7, మే లో 1.6, జూన్ లో 1.7, జులైలో 1.6, ఆగస్టులో 1.7 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించి, ఎప్రిల్ లో 1.21, మేలో 0.88, జూన్ లో 0.98, జులై లో 1.43, ఆగస్టులో 0.82 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసిందని అన్నారు. కేటాయింపుల ప్రకారం రాష్ట్రానికి యూరియా ను సరఫరా చేయలేక పోవటం వలన ప్రస్తుతం రాష్ట్రంలో 2.98 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడటంతో రైతులకు పంటకు సరిపడా యూరి యాను ఒకేసారి అందించలేకపోతున్నాము. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హోల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ నుండి వచ్చే వివరాలను జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని కలెక్టర్లకు సూచించారు. యూరియా సరఫరాలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెద్ద రైతుల అవసరాలకు విడతల వారిగా సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైతే పట్టాదారు పాసుపుస్తకాలు అనుసంధాన చేయాలన్నారు.

రైతులకు టోకెన్లు జారీ చేసి ఎలాంటి గందరగోళం లేకుండా యూరియా సరఫరా చేయాలని, యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, అన్ని శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పరిచి అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, రాష్ట్రాల మధ్య అక్రమ రవాణా అడ్డుకునేలా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. అధిక ధరలకు విక్రయించే లేదా ఇతర ఉత్పత్తులతో కట్టిపెట్టే ప్రైవేట్ డీలర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు సబ్సిడీ యూరియా మళ్లించే అవకాశమున్న యూనిట్లపై తనిఖీలు చేసి, వారి ఉత్పత్తి గణాంకాలు, బిల్లులు సరిపోల్చి, ఏమైనా పెద్ద వ్యత్యాసం ఉంటే డీలర్ మరియు యూన్సి కేసులు నమోదు చేయాలపి అన్నారు. యూరియా వినియోగాన్ని సమీక్షించేందుకు ప్రతి నెల టాప్ 20 కొనుగోలుదారులు, తరచుగా కొనేవారు, అధికంగా అమ్మిన రిటైలర్ల వివరాలను (dbtfert.nic.in) వెబ్సైట్లో తనిఖీ చేయాలని, రైతులకు యూరియాను మితంగా ఉపయోగించాలనీ, నానో యూరియా, డిఏపి ఎంఓపి,కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్, బయో-ఫెర్టిలైజర్స్ వంటివి వినియోగించమని ప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్థానిక మీడియా ద్వారా ప్రకటనలు విడుదల చేసి, రైతులకు ప్రభుత్వం సమయానికి సరఫరా చేస్తున్నదని నమ్మకం కల్పించాలని అన్నారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, మండలాల వారీగా కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించి, వ్యవసాయశాఖ, పోలీస్, సహకార సంస్థలతో సమన్వయం చేసి పారదర్శకంగా పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు. యూరియా సరఫరా సాధారణ స్థితికి చేరేవరకు కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడే మాటలకు భయాందోళనలకు గురయ్యి యూరియాను అవసరానికి మించి కొనుగోలు చేయవద్దని ఈ సందర్భంగా రైతులను కోరారు.కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు, జీఎం పరిశ్రమలు శ్రీమన్నారాయణ రెడ్డి, ఏడిఏలు శ్రీనివాసరావు, మురళీ, విజయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 18 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో





గ్రీవెన్స్ డే పురస్కరించుకొని ప్రజావాణి కార్యక్రమంలో 34 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీకరించిన దరఖా స్తులను సంబంధిత అధికారులకు జారీ చేస్తూ సమగ్ర వివరాలు సేకరించి పరిష్కరించనున్నట్లు తెలియజేశారు.గ్రీవెన్స్ డే లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, ఆర్డిఓ గోపిరామ్, డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, కొమరయ్య, డిఆర్డిఓ వసంత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించండి

**ఆన్లైన్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరపాలి**

**రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18,మేజర్ న్యూస్ (సూర్య): నానో యూరియా వినియోగం పై రైతులకు అవగాహన కల్పించాలని, యూరియా అమ్మకాలు ఆన్లైన్ ద్వారా మాత్రమే జరపాలని, భారీ వర్షాల కారణంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఆగ్రోస్ వ్యవసాయ దుకాణాల ద్వారా, ఇతర ప్రైవేటు షాపుల ద్వారా యూరియా విక్రయించాలని, అవసరం ఉన్నచోట డిమాండ్ కనుగుణం గా యూరియాను తెప్పించడం కోసం ప్రతిపాదనలు పంపామని, అందుకు అనుగుణంగా సంబంధిత మండల స్థాయి అధికారులు రైతు వివరాలు పాసుబుక్, ఆధార్ కార్డ్, ద్వారా ఆన్లైన్ విధానంలో ప్రస్తుతం ఉన్న యూరియాను సరఫరా చేయాలన్నారు, యూరియాను అధిక ధరలకు అసలు



విక్రయించకూడదని, కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన సూచించారు,సహకార శాఖ, ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు రైతులకు యంత్రాంగానికి సహకరిస్తూ ఉండాలని సూచించారు, అనవసర వదంతులను రైతులు అసలు నమ్మవద్దని తెలిపారు, కొంతమంది అక్రమ నిల్వలు చేసినట్లు, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు, తమ దృష్టికి వచ్చిందని అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, మండల స్థాయిలో టాస్క్ఫోర్స్ కమిటీల ద్వారా నిత్యం ఫర్టిలైజర్ స్ దుకాణాలను తనిఖీ చేయాలని, పి ఓ ఎం ఎస్, ఆన్లైన్, గోడౌన్ నిలువలు సరిపడాలని సూచించారు, ప్రస్తుతం ఉన్న సేల్స్ వివరాలను స్టాక్ వివరాలను విషయ సూచిక ద్వారా రైతులకు తెలియపరచాలని ఆయన కోరారు, సంబంధిత అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను పంపిణీ చేయాలని ఆయన సూచించారు.నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రస్తుతం వేయవలసిన యూరియా ఫర్టిలైజర్స్ గురించి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల ద్వారా ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు విని యూరియా కొనుగోలులను చేయాలన్నారు. భారీ వర్షాల కారణంగా వరదలు పెరిగే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలని నిత్యం నివేదికలు సమర్పించాలని వంతెనలు, ట్యాంకులు, లో లెవె ల్ కాజ్వేలు, నిత్యం గమనిస్తూ ఉండి ప్రజలకు వరదల వలన ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన అన్నారు, వీలైతే టోకెన్ స్మార్ట్ ల ద్వారా అమ్మకాలు జరపాలని సూచించారు. పూర్తిస్థాయిలో యూరియా అమ్మకాలపై పోలీస్ యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు పలు సూచనలు చేశారు.సంబంధిత అధికారులు, అన్ని మండలాల నుండి ప్రత్యేక అధికారులు సంబంధిత సిబ్బంది ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

# యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత**

**జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం**

**రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే**

**యూరియా కొనుగోలు చేయాలి**

**యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా**

**సమీక్షించిన మంత్రి తుమ్మల**





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ సూర్య: వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుండి డీసీపీ రాజమహేంద్ర నాయక్, జిల్లా వ్యవసాయా అధికారి అంబికా సోని తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. వీసీ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేశామని తెలిపారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి పేర్కొన్నారు.రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని తెలిపారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్ధవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఎపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. వీసీ లో పంచాయతీ రాజ్, మార్కెటింగ్, ఉద్యనవన తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జనహృదయురాలుకు జన్మదిన వేడుకలు

తొర్రూర్ ఆగస్టు 18 మేజర్ న్యూస్ (సూర్య): టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని తొర్రూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదినోత్సవాన్ని ఉత్సాహంగా జరిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి దంపతులు, పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రజాసేవలో ముందుండి, ముఖ్యంగా మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఆమె పార్టీ బలోపేతానికి చేసిన త్యాగం, కృషి అందరికీ ఆదర్శం అని తెలిపారు. నిరంతరం పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకురాలు మన నియోజకవర్గానికి ఉండటం గర్వకారణం అని ఆమె ప్రశంసించారు.అలాగే టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు, ప్రజలు చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలు నాకు గొప్ప బలమని. ఈ మద్దతుతోనే నేను మరింత ఉత్సాహంగా ప్రజల కోసం పనిచేస్తానని. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడమే నా ప్రధాన లక్ష్యం అని



పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మహిళా కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**యూరియా సమృద్ధిగా ఉంది**

**కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటాం**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 18, మేజర్ న్యూస్: భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే అనంతరం జిల్లా అధికారులతో భారీ వర్షాలు, సీజనల్ వ్యాధులు, యూరియా పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి వంటి అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. వర్షాలకు శిథిలావస్థకు చేరిన భవనాల్లో ప్రజలను ఉండనీయరాదని అదేవిధంగా పొంగిపొర్లుతున్న వాగులు వంకలు దాటినీయరాదని తెలిపారు. క్షేత స్థాయిలో అధికారులు పర్యటిస్తూ , ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఫర్టిలైజర్స్ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయించాలని, దోమలు ప్రబలే అవకాశం ఉన్నందున ఫాగింగ్ చేపట్టాలన్నారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి జ్వరాలు రాకుండా ఫీవర్ సర్వేకు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 24/7 ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర పరిస్థితులల్లో కంట్రోల్ రూమ్ నెంబర్ కు 9052308621 సమాచారం అందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కు సరఫరా చేసే ఇసుకలో లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, ఆర్డిఓ గోపి రామ్, డిప్యూటీ కలెక్టర్లు కొమురయ్య, సుహాసిని, డి ఆర్ డి ఓ వసంత జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 18 మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా పలువురు అధికారులు, గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధించిన ఘనతను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డివో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టాలి

**మంజూరైన పనుల టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరగా ప్రారంభించాలి**

**గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**కమిషనర్ చాహత్ బాజ్పాయితో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష**



వరంగల్ టౌన్, ఆగస్టు 18, మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్లో కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో డివిజన్ల వారీగా పలు పథకాల కింద కొనసాగుతున్న, చేపట్టబోయే, టెండర్ ప్రక్రియలో ఉన్న, కొత్త అభివృద్ధి పనులకు ప్రతిపాదనల సమర్పించవలసి ఉన్న అభివృద్ధి పనులపై డివిజన్ల వారిగా ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి త్వరితంగా చేపట్టుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పలు పథకాల కింద నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయడంతో పాటు ఇంకను ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించాలని, బల్దియాలోని 66 డివిజన్లో డివిజన్ కు 50 లక్షల రూపాయల చొప్పున స్టాంప్ డ్యూటీ పనులు 15 ఆర్థిక సంఘం ఎస్సీ ఉప ప్రణాళిక జనరల్ ఫండ్ క్రింద మంజూరైన పనులను తక్షణమే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా నిర్మించే డ్రైన్లు, స్ట్రాంగ్ వాటర్ డ్రైన్లఅభివృద్ధి పనుల ఎస్టిమేషన్ వెంటనే సమర్పించాలన్నారు. రీకాల్ టెండర్లను పిలిచి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. సమీక్షలో ఇంచార్జ్ ఎస్ ఈ మహేందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ బాబు, డి ఈ లు రవి కిరణ్ సారంగం రోజా రాణి, ఏఈలు వర్క్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు

బలహీన వర్గాల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

బహుజనుల పోరాట సత్తా చూపిస్తూ గోల్కొండ సింహాసనాన్ని అధిష్టించిన రాజు పాపన్న గౌడ్

గౌడ కుల యోధుడు మహావీరుడు మహా సూర్యుడు విప్లవ వీరుడు సర్దార్ పాపన్న

అన్యాయాన్ని సహించని చైతన్య కెరటం... గౌడ ముద్దుబిడ్డ పాపన్న

20 కోటలను జయించిన బహుజన తేజో కిరణం.... పాపన్న గౌడ్

గోల్కొండ కోటను ఏడు గడియలు పాలించిన గొప్ప వీరుడు

ఉమ్మడి మొండ్రాయి నార్లవాయి, ముమ్మిడివరం గ్రామాలలోని గౌడ కులస్తులు

వివిధ కుల పెద్దమనుషుల సమక్షంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళులు

చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గౌడ కులస్తులు, పెద్ద మనుషులు

**గౌడకుల పెద్దలు పోశాల సాంబయ్య గౌడ్ దుడ్డే కుమారస్వామి గౌడ్ గీతా పారిశ్రామిక గౌడ సంఘం అధ్యక్షులు మడత శ్రీనివాస్ గౌడ్**



సంగెం, ఆగస్టు 18 ( మేజర్ న్యూస్ సూర్య): ఢిల్లీ పీఠానికి గడగడలాడించిన తెలుగు తేజం, గోల్కొండ కోటపై మొగులాయిల పెత్తనాన్ని దిక్కరించిన దేశాలి. ఔరంగజేబుకి ముచ్చెమటలు పట్టించిన బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ కుల పెద్ద మనుషులు పాశాల సాంబయ్య గౌడ్ అన్నారు. సోమవారం రోజున సంగెం మండలంలోని ఉమ్మడి గ్రామాలైన మొండ్రాయి, నార్లవాయి , ముమ్మిడివరం గ్రామానికి చెందిన గౌడ కుల పెద్దమనుషులు పోశాల సాంబయ్య గౌడ్, దుడ్డే కుమారస్వామి గౌడ్ మడుత శ్రీనివాస్ గౌడ్ అలాగే గౌడ కుల సభ్యులు వివిధ కులాల పెద్ద మనుషులు కలిసి కౌండిన్య గీతా పారిశ్రామిక గౌడ సంఘం భవనం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి గ్రామాలకు చెందిన పెద్దమనుషుల సమక్షంలో గౌడ కులస్తులు వివిధ కుల పెద్ద మనుషులు కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు అనంతరం ఆహుతులందరికీ స్వీట్లు, కారా, అరటిపండ్లు పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రజలు అందరూ అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

### రాజుల గుండెల్లో నిద్రించిన విప్లవ వీరుడు బహుజన తేజో కిరణం పాపన్న గౌడ్

**గీత పారిశ్రామిక గౌడ సంఘం అధ్యక్షులు మడత శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ**

కణకణ మండే నిప్పుకణమై తురుష్క రాజుల గుండెల్లో నిద్రించిన విప్లవ వీరుడు సామాన్యుడు నుండి ఆసామాన్యుడుగా ఎదిగి, గోల్కొండ సింహాసనాన్ని అధిష్టించిన అభినవ శివాజీగా అన్యాయాన్ని సహించని చైతన్య



కెరటంగా రాచరికమంటే వారసత్వం కాదని చాద్, 20 కోటలను జయించిన బహుజన తేజో కిరణం అని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆ మహానీయుడికి నమస్సుమాంజలులు అని అన్నారు.

### మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడు బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు పాపన్న గౌడ్

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాల రమేష్ మాట్లాడుతూ... సమాజ స్థాపన కోసం ప్రాణాలను పణంగా పెట్టిన మహా వీరుడని, పేదల పాలిట ఆపద్బాంధవుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. గోల్కొండ ఖిల్లాపై విజయకేతనం ఎగరవేయడమే లక్ష్యంగా తుదివరకు పోరాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, జనహృదయంలో అత్తనొక సర్దార్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వరంగల్ జిల్లా ఖిలాషాపురం గ్రామంలో ఒక సామాన్య గీత కార్మికుల కుటుంబంలో జన్మించి, బహుజన కులాల అందరితో సన్నిహితంగా ఉండేవాడు. చాకలి సర్వప్న, మంగల మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్ళు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహెబ్ వీరంతా ఆయన ప్రధానఅనుచరులు, 12 మందితో మొదలైన ఆ పోరాటం 12 వేల సైన్యంగా అవతరించింది. అమ్మ తాటి చెట్టు ఎక్కను, లొట్టి పట్టను గోల్కొండ పాలన పగ్గాలు పట్టడమే నా జీవిత ఆశయం అని తల్లికి ఇచ్చిన మాట ప్రకారం, గోల్కొండ కోటపై వండయాత్ర చేసి గోల్కొండ కోటను ఏడు గడియలు పాలించిన గొప్ప వీరుడు సర్వాయి పాపన్న గౌడ్. ఇలాంటి బహుజన ఉద్యమనాయకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను. ఈ తరం బహుజనులంతా ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజుల్లో బహుజన రాజ్యస్థాపన లక్ష్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారని అన్నారు.అగ్రకుల పెత్తనాన్ని అణచాలంటే ఒకరితో సాధ్యం కాదని మొత్తం బహుజన కులాలను ఏకం చేసిన వీరుడు పాపన్న గౌడ్ ; వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న క్రీ.శ 1650 ఆగస్టు 18న వరంగల్ జిల్లా ఖిలాషాపూర్ గ్రామంలో గౌడ కులంలో జన్మించాడు. పాపన్న తండ్రి ఆయన చిన్నతనంలోనే చనిపోతే తల్లి సర్వమ్మ అన్నీ తానై గారాబంగా పెంచింది. పాపన్న కల్లుగీత వృత్తి కొన సాగిస్తూ యుక్తవయసులోనే భూస్వాముల, దేశముఖ్ ల నిరంకుశత్వాన్ని, దాష్టీకాలను సహించలేక, మూఢ సంప్రదాయాలనీ, కట్టుబాట్లని ఎదిరించి పోరుబాట పట్టాడు. అయితే, అగ్రకుల పెత్తనాన్ని అణచాలంటే ఒక్కరితో సాధ్యం కాదని, మొత్తం బహుజన కులాలను ఏకం చేయాలనుకున్నాడు. తన స్నేహితులైన చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు,



దూదేకుల పీరు, కొత్వాల్ మీర్ సాహెబ్ లతో కలిసి పాపన్న చుట్టూ జరుగుతున్న విషయాల గురించి గంటల తరబడి చర్చించేవాడు. వాళ్లకి తన మార్గం, భవిష్యత్తు కార్యాచరణని వివరించి గెరిల్లా సైన్యాన్ని తయారు చేసుకున్నాడు. ధనవంతులు, జమీందారులపై రహస్య దాడులు చేసి కొల్లగొట్టిన ధనంతో మెరుగైన ఆయుధాలను సమకూర్చుకున్నాడు. దొరల బాధితు లకు విముక్తి కలిగించి తన సైన్యాన్ని విస్తరించుకు న్నాడు. ఈ క్రమంలోనే ఉత్తర తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో అగ్రకుల భూస్వాములు, ధనవంతుల గడీలపై, కోటలపై దాడి చేస్తూ, ఆ గడీలను కోటలను స్వాధీనపర్చుకుని, కోటలలో దాచుకున్న దోపిడీ ఆస్తు లని కొల్లగొట్టి పేద ప్రజలకు పంచిపెట్టి, బందీలుగా మగ్గుతున్న అణగారిన వర్గాల ప్రజలను విడిపించాడు అని అన్నారు.

### తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు పాపన్న గౌడ్ ; మడత కేశవులు గౌడ్

మొఘల్ చక్రవర్తి 'బహదూర్ షా' బహుజనుడైన పాపన్నను గోల్కొండ కోటకు రాజుగా చేయడాన్ని జమీందార్లు, దేశముఖ్ లు, జాగీర్దార్లు జీర్ణించుకో లేకపోయారు. పాపన్నను ఎలాగైనా రాజ్యాధికారం నుంచి తప్పించాలని కుట్రలు పన్నారు. తెలంగాణ లో మొఘల్ చక్రవర్తుల రాజ్య విస్తరణను అడ్డుకుని 30 ఏండ్లు తెలంగాణ గడ్డని పాలించిన పాపన్న విజయాలకు బెదిరిపోయిన సుబేదార్లు, భూస్వా ములు కుట్రలు పన్ని పాపన్న పరిపాలనలో తాము కొనసాగలేమని, ఆయనను పదవి నుంచి తప్పించాలని 'బహదూర్ షా'ని వేడుకోవడంతో ఆయన పాపన్నను బంధించి తేవాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశాడు. దీంతో 'యూసఫ్ ఖాన్ రుజ్బహాని' నాయకత్వంలో పెద్ద ఎత్తున మొఘల్ సైన్యం పాపన్న పై మూకుమ్మడిగా దాడికి దిగగా ఇరు సైన్యాల మధ్య జరిగిన భీకర పోరులో పాపన్న తీవ్రంగా గాయపడి తప్పించుకున్నాడు. తప్పించుకున్న పాపన్న తనకు సురక్షిత ప్రాంతంగా భావించి హుస్నాబాద్ ప్రాంతానికి చేరుకుని అక్కడ రహస్యంగా కల్లుగీత కార్మి కుడిగా జీవనం సాగిస్తూనే ఎల్లమ్మ గుడిని కట్టించాడని చరిత్రకారులు చెబుతున్నారు. ఈ తరుణంలో ఒక విద్రోహి అందించిన సమాచారంతో మొఘల్ సైన్యం ఆయనను గుర్తించి బంధించడానికి ప్రయత్నించగా, శత్రువు చేతిలో మరణించడం ఇష్టం లేక పాపన్న తనకు తానే ఆత్మహత్య చేసుకున్నాడని ప్రజల్లో ఒక కథనం ఉంది. మరో కథనం ప్రకారం 1709లో ఇరు సైన్యాల మధ్య జరిగిన పోరులో మొఘల్ సైన్యం ఆయనను బంధించి పాపన్న తలను 'బహదూర్ షా'కు కానుకగా ఢిల్లీకి పంపి, పాపన్న మొండాన్ని గోల్కొండ కోటకు వేలాడదీశారని మరో కథనం కూడా ప్రచారంలో వుంది. ఇలా వివిధ కథలు ప్రచారంలో ఉన్నప్పటికీ



ఆయన ఒక యోధుడిగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని తెలిపారు. కార్యక్రమంలో దుడ్డే చిరంజీవి, పోశాల ప్రవీణ్, బాల్లే మురళి, మడత శ్రీనివాస్, వీరగోని మురళి, మడత రామ్మూర్తి, పొగాకుల బాబు,మచ్చిక వీరస్వామి,వేముల వెంకటేష్, మడత రమేష్,దుడ్డే శ్రీనివాస్, కర్ధూరి సంపత్, పెండ్లి రాములు, దామెరుపుల రాజేశ్వర్, వీరభద్రయ్య, వీరయ్య,చెవ్వ చిన్న స్వామి, కన్నెబోయిన స్వామి,నాగబెల్లి కరుణాకర్, పాముసూరి మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 92 ఫిర్యాదులు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఆగస్టు 18, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 92 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు మానవతా దృక్పథంతో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ వాతావరణ శాఖ జిల్లాకు ఆరేంజ్ అలెర్ట్ ప్రకటించిన నేపధ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, రోడ్లు మరియు రవాణా, వైద్య ఆరోగ్య శాఖల జిల్లా అధికారులు శాఖల వారిగా అంతర్గత సమావేశాలు నిర్వహించుకొని పరిస్థితుల కనుగుణంగా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిడబ్ల్యూఓ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# రామప్ప, లక్నవరంను అభివృద్ధి చేస్తాం

**ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి**

**పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి**

**ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ**

**రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క**

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 18 (మేజర్ న్యూస్): రామప్ప, లక్నవరం ను అభివృద్ధి చేస్తూ, రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామములో 37 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఎకో ఎత్నిక్ విలేజ్, డెవలప్మెంట్ వర్క్స్ ఫౌండేషన్ స్టోన్ ను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నానని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రాంతాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప, లక్నవరం, మేడారం సమ్మక్క సారలమ్మ, బోగత జలపాతం, బ్లాక్ బెర్రీ, దట్టమైన అటవీ ప్రాంతాలలో పర్యాటకులను ఆకర్షించే విధంగా ఇప్పటికే పలు రకాల





పనులను పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ రహదారికి సమీపంలో చేతివృత్తుల వారు వారి వృత్తి పనులను చేసుకొని అమ్మ కానికి వీలుగా 37 కోట్ల రూపాయలతో పర్యాటక స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడంతో పాటు హ్యాపీ థియేటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రామప్పలో 13 కోట్ల రూపాయలతో ఐర్లాండ్ పనులను చేపట్టడం జరుగుతుందని, ములుగు జిల్లాలో పర్యటక హబ్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అన్నారు. లక్నవరంలో మరో రెండు ఐలాండ్ పనులను చేపట్టడమే కాకుండా పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అదనపు నిధులను తీసుకురావడం జరిగిందని అన్నారు. సంవత్సరం జనవరి మాసంలో జరగనున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని మేడారం ప్రాంతంలో భక్తుల సౌకర్యం కోసం శ్వాశత పనులు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్ల రూపాయలను కేటాయించిందని, వాటికి సంబంధించిన పనులను త్వరలోనే చేపట్టడం జరుగుతుందని అన్నారు.మేడారం జాతరలోని జంపన్న వాగు పై భక్తులకు అనుకూలంగా ఐదు కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని అభివృద్ధిలో పర్యాటక ప్రాంతంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి సీతక్క ములుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్రం నుండి నిధులు తీసుకురావడమే కాకుండా కేంద్రం నుండి నిధులను తీసుకువచ్చి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో ములుగు జిల్లాలు పూర్తిస్థాయిలో పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారి శివాజీ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం**

**లక్షా 13 వేల కోట్ల వ్యయం**

**యూరియా, ఎరువుల లభ్యత పై**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**





హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 18 మేజర్ న్యూస్ సూర్య: వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటల రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని పేర్కొన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని తెలిపారు.ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి పేర్కొన్నారు.మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటి వరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని తెలిపారు. అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు.రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడి అప్పగింత

గీసుగొండ ఆగస్ట్ 18 మేజర్ న్యూస్ (సూర్య



ఇంటి నుంచి స్కూల్ కి వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో తప్పిపోయిన బాలుడిని గీసుగొండ పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు.పోలీసులను తెలిపిన వివరాల ప్రకారం... మనుగొండకు చెందిన కంబాల వరుణ్ సందేశ్ (12)సోమవారం ఇంటి నుంచి గంగదేవి పల్లి లోని ఉషోదయ స్కూల్ కి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో తప్పిపోయాడు.బాలుడు తండ్రి కంబాల రంజిత్ కుమార్ పిర్యాదు మేరకు గీసుగొండ సీఐ ఎ.మహేందర్ వెంటనే స్పందించి రెండు పోలీసు బృందాలను ఏర్పాటు చేసి బాలుడి ఆచూకీ కనుక్కొని తల్లిదండ్రులు వద్దకు చేర్చారు.ఈ సందర్భంగా సీఐ,ఎస్ ఐ లకు బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి



కాజీపేట ఆగస్టు 18 మేజర్ న్యూస్ (సూర్య)

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి ఉత్సవాలను గౌడ సంగం అధ్యక్షులు బొల్లికొండ యాదగిరి ఆధ్వర్యంలో కాజీపేట కూడలిలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు బుర్ర బాబురావు, మోడం రాజేష్, బండి కరుణాకర్, నాగపురి రామ్ కి, పిల్లల కుమార్, మేడం రమేష్, పిల్లల సుధాకర్, బొల్లెపల్లి శేఖర్, బొల్లెపల్లి రాజేష్, బమ్మిరాజ్, పల్లగానే అమ్మయ్య, బుర్ర రామ్, బుర్ర శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, తాళ్లపల్లి శ్యామ్, నాగపూర్ రఘు, నాగపురి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలం

కాజీపేట ఆగస్టు 18 మేజర్ న్యూస్ (సూర్య)

కాజిపేట్ మండలం మడికొండ గ్రామంలో అంబేద్కర్ విజ్ఞాన మందిరం ఎస్సీ కాలనీలో, డాన్ బో నవజీవన్ సోషల్ నెట్వర్క్ సహకారంతో, బహుజన సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ఇన్చార్జి వస్కుల ప్రవీణ్ కుమార్ (ట్యూషన్ సెంటర్ కోఆర్డినేటర్) ఆధ్వర్యంలో, నూతనంగా సాయంత్రకాల ట్యూషన్ ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా ఫాదర్ తామస్, మడికొండ పిఎస్ హెడ్ కానిస్టేబుల్ జయరాజు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం 5:30 నుండి 7:30 వరకు నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఉచితంగా విద్యను బోధించబడుతుంది అని తెలిపారు. ఈ సమాచారాన్ని తల్లిదండ్రులు తెలుసుకొని పిల్లలను ప్రోత్సహించి ఉచిత ట్యూషన్ కి పంపాలని తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబాలు విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జాంబవ సంఘ కుల పెద్దలు, ఆయా పార్టీ నాయకులు మరియు టీచర్స్ విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులను నిలబెట్టి గెలిపిస్తా

**కాంగ్రెస్ జెండా మోసిన నిజమైన కార్యకర్తలు నరకాన్ని అనుభవిస్తున్నారు**

**అతి త్వరలో 2 వేల మంది కార్యకర్తలతో బహిరంగ సభ నిర్వహిస్తా**

**పోరాట వీరుల స్ఫూర్తితో ముందుకు సాగుతా**

**పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్**



దేవరుప్పుల ఆగస్టు 18 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సోమవారం పత్రిక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా బెదిరింపులకు భయపడకుండా ఆర్థిక ఇబ్బందులను తట్టుకొని నిలబడి ప్రస్తుతం పాలకుర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న యశస్విని రెడ్డి గెలుపు కోసం పార్టీ కార్యకర్తలను కలుపుకుపోతూ పార్టీ గెలుపుకై అహర్నిశలు చేశానని మమ్ములను అవహేళన చేస్తూ నీచంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్న ప్రజలకు కార్యకర్తలకు లబ్ధి జరగడంలేదని అప్పుడు కాంగ్రెస్ పార్టీని నామరూపం లేకుండా చేయాలని కుట్ర పన్నిన వ్యక్తులు ఈరోజు అధికారం వచ్చిన తరువాత మీ చెంత చేరి అసలైన కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను హింస చేస్తున్నారని అన్నారు. శ్రీ వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం గుట్టను క్వారీ పనుల నిమిత్తం ధ్వంసం చేయకుండా ప్రజాస్వామ్యబద్ధంగా అడ్డుకొని గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీసి వ్యతిరేకించినందుకు 1కోటి 20 లక్షలు కట్టాలని గత రెండు రోజుల క్రితం కోర్టు నుండి నాకు నోటీసు వచ్చిందన్నారు. గ్రానైట్ తవ్వకాలకు మీరు వ్యతిరేకమైతే మీకు సపోర్ట్ చేసే వ్యక్తులకు నోటీసులు పోకుండా నాకు నోటీసులు రావడానికి కారణమేంది అన్నారు. దేవస్థానం అభివృద్ధి అని చెప్పి కోటి రూపాయలు సాంక్షన్ చేశానని చెప్పారు. గుట్ట ముందు అభివృద్ధి అని గుట్ట వెనకాల తవ్వకాలు ఈ నోటీసులు ఏంది అని ప్రశ్నించారు. ఈ నోటీసులు నాకు ఇవ్వడం ఏంది అక్కడ ఉన్నవారికి ఇవ్వకపోవడం ఏంటి అని అన్నారు. గుట్టను కాపాడే వారిని బెదిరించి అదిరించి చేయడమే మీ లక్ష్యమని అన్నారు. ముఖ్యంగా పరదేశసురాలైన ఝాన్సీ రెడ్డి మొన్నటిదాకా ఇన్చార్జి అని చెప్పుకుంది ఏదో రకంగా ఒక పదవిని తెచ్చుకుంది. నేను కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేస్తా ఎంతోమంది నాయకులు వచ్చారు పోయారు. ఎంతో మంది వచ్చినా పోయినా మేను మాత్రం కాంగ్రెస్ ను వీడే లేదని పార్టీ భవిష్యత్తు కోసం కష్టపడతామని అన్నారు. మేమంతా కాంగ్రెస్ పార్టీని కాపాడుకునే వాళ్ళం దయాకర్ రావు దగ్గర నుండి వచ్చిన వాళ్ళు మీరు మీకు దయాకర్ రావుకు వ్యాపారాల విషయంలో ఏమి తేడా వచ్చిందో అది మీరు మీరు చూసుకోండి కానీ మమ్మల్ని ఎందుకు బలి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అడుగుతున్నాను అని అన్నారు. ప్రతిపక్షంలో ఉండి అవహేళన చేసిన వ్యక్తులు ఈరోజు మీ దగ్గరికి వచ్చి చట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నారు. జండా మోసిన కార్యకర్తలు నలిగిపోతుండ్రు చాలా ఇబ్బందులు పడుతుండ్రు నరకాన్ని అనుభవిస్తుండ్రు తెచ్చుకున్న రాజ్యం ఒక రాక్షస రాజ్యం నుంచి విముక్తి కలిగిస్తే కొరివి దయ్యాల పాలయిందనే విధంగా ఉంది మా పరిస్థితి అన్నారు. కాంగ్రెస్ పార్టీని కాపాడాలని ఎన్నిసార్లు చెప్పిన వాళ్ళ విధానం మారడం లేదని, మండలానికి చెందిన వాగు నుండి బీఆర్ఎస్ హయాంలో ఇసుక అక్రమంగా రాత్రిపూట తరలుతుందని ఎన్నోసార్లు అడ్డుకున్న రోజులు ఉన్నాయని అన్నారు. ఇప్పుడు పట్టపగటిలే ఎవరి అనుచరులు అక్రమ ఇసుక నడిపిస్తున్నారో తెలియాలన్నారు. పైన ఉన్న కాంగ్రెస్ పార్టీ వేరు ఈ పాలకుర్తి లో ఉన్న కాంగ్రెస్ పార్టీ వేరుగా నడుస్తుంది మేము ఆ దోపిడి జరగకూడదని చెబుతున్నాం. పోలీస్ వ్యవస్థ ఏం చేస్తుంది రెవెన్యూ వ్యవస్థ ఏం చేస్తుందని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని రేపు భవిష్యత్తులో తిరుగుబాటు చేస్తారని అన్నారు. మీరు గెలిచారు మీ పని అయిపోయింది కానీ రేపు గెలువబోయే సర్పంచులు ఎంపీటీసీలు ప్రజలకు సేవ చేయాలే తప్పు చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీని తప్పుదోవ పట్టిస్తున్నారనీ అన్నారు. ముఖ్యంగా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలు కాక ఏ ఒక్కరికి కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి టికెట్ రాకూడదు వస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయి కచ్చితంగా మేము ఇండిపెండెంట్ అభ్యర్థులను నిలబెడతామన్నారు. నన్ను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజల పక్షాన నిలబెట్టి ప్రజల తరఫున నిలబడి నేను గెలిపించుకోవడం జరుగుతుందని సూచిస్తున్నాను. ఇప్పటికి కూడా హెచ్చరిక చేస్తున్నాం కాంగ్రెస్ పార్టీని మేము విడాలంటే మా మనసు ఒప్పుకోవడం లేదన్నారు. పార్టీ భవిష్యత్తు కోసం పార్టీ ఎదగడానికి ఆర్థికంగా నేను పది సంవత్సరాలు ఎంతో నష్టపోయానని అయినా కాంగ్రెస్ జెండా వీడలేదని అన్నారు. ఇది పోరాటాల గడ్డ అని పోరాట వీరులు దొడ్డి కొమరయ్య షేక్ బందగి చాకలి ఐలమ్మ నల్ల నరసింహులు టాను నాయక్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పుచ్చలపల్లి సుందరయ్య మల్లు స్వరాజ్యం పోరాట వీరుల స్ఫూర్తితో ముందుకు సాగుతామని కాంగ్రెస్ పార్టీని వీడి పోతే మీరు పోవాలి కానీ మేము కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అతి త్వరలో కొడకండ్ల పాలకుర్తి దేవరుప్పుల మూడు మండలాలకు సంబంధించిన 2 వేల మందితో కార్యకర్తలతో ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి పెద్ద ఎత్తున నేను ఒక బహిరంగ సభను నిర్వహిస్తానని దయాకర్ రావు అని దొరకే భయపడలేదు దొరసానివి నీవెంత మరొకసారి ఆలోచించుకోండి కాంగ్రెస్ వాటిని కాపాడుకోవడానికి స్వతంత్ర అభ్యర్థులను ప్రజలు ఆమోదించాలని ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి చేయూత..

కేసముద్రం, ఆగస్టు 18:



కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన చీపురు భిక్షపతి ఇటీవల మృతి చెందడంతో ఆయన తల్లికి కేసముద్రం స్టేషన్ జెడ్పీ హైస్కూల్ 2003-04 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు రూ.15వేల నగదు, ఒక క్వింటా బియ్యం సోమవారం అందజేశారు. బాల్యమిత్రుడు మృతి చెందడంతో స్నేహితులం తా స్పందించి వృద్దు రాలైన ఆ తల్లికి సహాయాన్ని అందించారు. కొడుకు చనిపోయిన బాధలో ఉన్న ఆ తల్లికి బాల్య మిత్రులంతా ఓదార్పును ఇవ్వడమే కాకుండా మనోధైర్యాన్ని కల్పించారు. స్నేహితున్ని గుర్తుంచుకొని సహాయాన్ని అందివ్వడం పట్ల ఆ బ్యాచ్ విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్ కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం నిరసన..

**కేసముద్రం, ఆగస్టు 18:**



కేసముద్రం విలేజ్ చైతన్య నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాగునీటి కోసం మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు మాట్లాడుతూ కాలనీలో త్రాగునీటి నల్లాలు రాక వారం రోజులు అవుతుందని,సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి తమకు త్రాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రమాదేవి,వళ్ళందాస్ మౌనిక,పెండల కళమ్మ,పోకల దివ్య, మట్టే పద్మ, వళ్ళందాస్ ఎల్లమ్మ,వలందాస్ అమృత,పోకల సంగీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు

**నల్ల బెల్లి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ సూర్య**



నల్లబెల్లి మండలం నందిగామలో సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు జంగిలి మోహన్, మాజీ సర్పంచ్ జంగిల్ శంకరయ్య, పార్టీ కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..

**కేసముద్రం, ఆగస్టు 18:**



కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్ సర్దార్ పాపన్న గౌడ్ త్యాగస్ఫూర్తి, పోరాట పటిమ, ప్రజల కోసం ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించా రు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రజల గర్వ కారణమని ఆయన ఆలోచనలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల హక్కుల కోసం పోరాడిన మహనీయులు పాపన్న.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**కాజీపేట ఆగస్టు 18 మేజర్ న్యూస్ (సూర్య)**
కాజీపేట మండలం రాంపూర్ గ్రామంలో కల్లుగీతా కార్మిక సంఘం మండల అధ్యక్షులు బండి రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షులు గడ్డం వీరాంజనేయులు గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి కల్లు గీత కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 350 ఏళ్ల క్రితమే పేదల పక్షాన నిలబడి పోరాడిన యోధుడని, పాపన్న వీరత్వాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన విగ్రహానికి హైదరాబాదులో ముఖ్యమంత్రి భూమి పూజ చేస్తున్నారని, ట్యాంకుబండు పైన ఉన్న వీరుల విగ్రహాల పక్కన ఆయన విగ్రహాన్ని కూడా నెలకొల్పబోతున్నారని, పాపన్నను ఆదర్శంగా తీసుకొని ఉద్యమ స్ఫూర్తితో మన హక్కులను సాధించుకొనుటకు ముందుకు రావాలని ఆయన కోరారు. గీతా కార్మికుల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన తెలిపారు. అనంతరం కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మికులు కొట్లాడి తెచ్చుకున్న 560 జీవో ప్రకారం సొసైటీలకు 5 ఎకరాల భూమి కేటాయించాలని, తక్షణమే అందరికీ సేఫ్టీ మోకులు అందించి గీతా కార్మికుల ప్రాణాలు కాపాడాలని, సర్దార్ సర్వాయి పాపన్న భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమి ఎకరం కేటాయించాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన, కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు కాసగోని రవి గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ జనగాని సాయికుమార్ గౌడ్, కాజీపేట మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల విజయ్ గౌడ్, ధర్మసాగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు చింత మధు గౌడ్, ముందు విజేందర్ గౌడ్, సీనియర్ నాయకులు గడ్డం యాదగిరి గౌడ్, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, గీతా కార్మికులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి పసుపు కుంకుమ పూలతో పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు

**నల్లబెల్లి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ సూర్య**



నల్లబెల్లి మండలంలోని గోవిందా పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రంగాయి చెరువు మత్తడి పోస్తుండగా నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి పసుపు కుంకుమ పువ్వులతో పూజ చేసి కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చార్ల శివారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య బౌసింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రఘుపతి, మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్రెడ్డి, మండల యువ నాయకులు దేగల కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, వేంగాల్ దాస్ రమేష్, జంగిల్ మోహన్, పైడి, మండల్ నాయకులు తేజావత్ సమ్మయ్య, యాకయ్య, రవీందర్రావు, భూక్య భాస్కర్, నరేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పార్థీవ దేహాన్ని సందర్శించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి...

**కేసముద్రం ఆగస్టు 18:**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండు గోపాల్ తండ్రి సోమయ్య అనారోగ్యంతో మృతి చెందిగా విషయం తెలుసుకున్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు సోమయ్య పార్థీవ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శిం చిన వారిలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ జిల్లా నాయకులు బండారు దయాకర్,కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్,వేముల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారాయణ రెడ్డి, కాటం రాం రెడ్డి, సంకేపెల్లి చిన్నా రెడ్డి, కనుకుల రాంబాబు, మహేష్, కముటం సురేందర్, కొంతం కోటి తదితరులు ఉన్నారు.



### ప్రతిఒక్కరు సైబర్ నేరాలు, ఆర్థిక

# అక్షరాస్యత పైన అవగాహన కలిగి ఉండాలి




**నర్సంపేట ఆగస్టు 18 మేజర్ (న్యూస్)**

సూర్య,వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం, గురిజాల గ్రామంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం సోమవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట ఎ.పి.ఎం. ఝాన్సీ మరియు వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కోఆర్డినేటర్ భాస్కరచారి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎ. పి. ఎం మాట్లాడుతు ముఖ్యంగ ఇప్పుడున్న ప్రస్తుత కాలంలో ప్రతిఒక్కరు చాలా జాగ్రత్తగ, అప్రమత్తంగా ఉండాలి. యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారు. మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించి క్రమ క్రమగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కజేస్తున్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ లు లాంటివి కూడా ఎక్కువయ్యాయి. తమ కుటుంబ సభ్యులలో ఒకరు ఆపదలో ఉన్నారని లేదా నేరం చేసి మాకు దొరికిపోయాడు అని కాబట్టి వెంటనే ఎక్కువమొత్తంలో మాకు డబ్బులు పంపిస్తేనే అవదిలేస్తమని బయబ్రాంతులకు గురిచేస్తే నేరుగా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి తమని తాము కాపాడుకోవచ్చు, రకరకాల ఆప్ లలో గేమ్స్ ఆడి డబ్బులు పోయిన అనంతరం బయంతో, అవమానంతో ఎవరికి చెప్పుకోలేక ఎదురైన సమస్యను పరిష్కరించుకోలేక ఆత్మహత్య చేసుకొని తమ నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. కాబట్టి ప్రతిఒక్కరు అన్ని విషయాల్లో జాగ్రత్తగ ఉండాలి. సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గోల్డెన్ అవర్ ని. గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. అనంతరం వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతు అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘం కమ్యూనిటీ కోఆర్డినేటర్ మహేందర్, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కో'ర్డినేటర్ ముబీన్ మరియు సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, కళాకారులు రాజేందర్, లక్ష్మణ్ స్థానిక స్వయం సహాయక సంఘాల అధ్యక్షులు సునీత, మమత, లావణ్య తో పాటు మహిళలు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ గుడి ప్రతిష్టకు అందరూ ఆహ్వానితులే

**నెల్లికుదురు ఆగస్టు 18 మేజర్ న్యూస్ (సూర్య)**



రిమండల కేంద్రంలో ఆగస్టు 20వ తేదీనమాల ముత్యాలమ్మ ఆలయప్రతిష్టకు ప్రతి ఒక్కరూ హాజరైకార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిమాల సంఘం కమిటీ సభ్యులు అన్నారు.సోమవారం వారు మాట్లాడుతూమాల ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,పార్లమెంట్ సభ్యులుపోరిక బలరాం నాయక్, శాసనమండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్రావు,జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులుజాటోత్ హుస్సేన్ నాయక్,మాజీ ఎంపీ బారాసజిల్లాఅధ్యక్షురాలుమాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ లుహాజరు కాబోతున్నారని అన్నారు.వేద పండితులతో యజ్ఞాలు పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టచేయడం జరుగుతుందనిగ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిమాల సంఘం సభ్యులు కోరారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు

**డోర్నకల్ ఆగస్టు18: మేజర్ న్యూస్ (సూర్య)**



డోర్నకల్ మండలంలోని పలు గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఆగస్టు18 బడుగుల బాటసారి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని యాది చేసుకుంటూ తెలంగాణలో స్థానిక స్వపరిపాలనను ఏర్పాటు చేసి,దక్కన్ రాజ్యంపై డిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి గోల్కొండ ఖిల్లాపై స్వతంత్ర బావుటా ఎగరవేసిన బహజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జనన మరణాలు తెలియని వారు చాలా మంది ఉంటారు.కాని సార్ధక నామం కలిగిన వారు అరుదుగా ఉంటారని కోనియడారు.పుట్టక సాధరమైన ఆయన జీవించిన కాలం అసాధరణమైనదని వ్యక్తిగా కాకుండా బహుజన శక్తిగా ఎదిగిన ధీశాలి సర్వాయి పాపన్న ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా జరగడం శుభాపరిణమమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన విగ్రహాన్ని ఏర్పాటుకు పునుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రివర్గనికి గౌడ సంఘం ధన్యవాదాలు తెలిపారు



## ఆర్థిక చేయూత..

**కేసముద్రం ఆగస్టు 18:**



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ కేసముద్రం గ్రామ నివాసి సుంకరబోయిన యాకన్న ఇటీవల మృతిచెందగా మృతుని చిన్న కుమారుడు శివాజీకి చెందిన శ్రీ వివేకవర్ధన్ హై స్కూల్ పదవ తరగతి క్లాస్మేట్స్ సోమవారం యాకన్న దశదిన కర్మ కు హాజరై కుటుంబ సభ్యులకు రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట కార్తీక్, సురేష్, యశ్వంత్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**నర్సంపేట ఆగస్టు 18 మేజర్ (న్యూస్) సూర్య**

నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ మహిళ కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిలువేరు రజినీ భారతి మాట్లాడుతూ నర్సంపేట అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తూ, పేదల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న జననాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

# ఘనంగా నర్సంపేట ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**నల్లబెల్లి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ సూర్య,**
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారంనల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మనందరి ప్రియతమ నాయకులు దొంతి మాధవ రెడ్డి ని ఆ దేవుని ఆశీస్సులతో ప్రజలందరి అభిమానాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు.అదేవిధంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, ఎమ్మెల్యే నాయకత్వంలో నర్సంపేట నియోజక వర్గ%శీ% మరింత అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చార్ల శివారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు, మండల ఉపాధ్యక్షులు కొమరారెడ్డి, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య బౌసింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుటుంబ రఘుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండి అశోక్, మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, వేముల సంపత్ రెడ్డి, అజ్మీర తిరుపతి, వెంగల్ దాస్ రమేష్, శ్రీపతి సుమన్, జంగిల్ మోహన్, ఎరుకలి నరేష్, సంకోజు మధుసూదన చారి, పైడి, సిద్ధ సంతోష్, మందడి శ్రీనివాస్ రెడ్డి, మండల్ నాయకులు ద్యాగల కృష్ణ, తేజావత్ సమ్మయ్య, యాకయ్య, జనపతి రెడ్డి, భూక్య భాస్కర్, నాగరాజు, నరేష్, పోల్ దాసరి శ్రీనివాస్, బోళ్ల రాము, శ్రీకాంత్, మాసంపల్లి ప్రభాకర్, కన్నెబోయిన సురేష్, గాజు బిక్షపతి, దండు కర్ణాకర్, నరేష్, సుధాకర్, హరీష్, కిషన్, లక్ష్మణ్, చోటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**పాలకుర్తి ఆగస్ట్ 18మేజర్ న్యూస్ (సూర్య)**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నందు కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి లు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో ప్రభంజనం సృష్టించిన మహా నాయకురాలు ఝాన్సీ రెడ్డి అని, పాలకుర్తి గడ్డపై పులిబిడ్డ లాగా వచ్చి ప్రజల మనసును గెలుచుకున్న మనసున్న మహా నేత ఝాన్సీ రెడ్డి అని అన్నారు. ఝాన్సీ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**పాలకుర్తి ఆగస్ట్ 18 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన మహానుభావుడు. సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా, స్వదేశీ పరిపాలన కోసం పోరాడిన వీరుడు. ఆయన త్యాగం, ధైర్యం, నాయకత్వం తరతరాలకు స్ఫూర్తిదాయకం. తెలంగాణ ప్రజలు గర్వపడే యోధుడు పాపన్న గౌడ్ గారు" అని పేర్కొన్నారు.అనంతరం కార్యక్రమంలో పాపన్న గౌడ్ గారి జీవిత విశేషాలను, ఆయన పోరాట గాథలను వివరిస్తూ సభ నిర్వహించారు. ప్రజల్లో ఆయన ఆశయాలు నేటికీ సజీవంగా ఉన్నాయని, వాటిని కొనసాగించడం మనందరి బాధ్యత అని నేతలు తెలిపారు.జయంతి సందర్భంగా గౌడ పెద్దలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయనను స్మరించారు.

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**నర్సంపేట ఆగష్టు 18మేజర్ (న్యూస్ )సూర్య**



పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న.నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణం.సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని స్మరించుకుంటూ తెలంగాణ తొలిరాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆ మహానుభావున్ని సర్మించుకుంటున్నాము.

# నిజాయితీ చాటిన ఆర్టీసీ కండక్టర్ సాపిత రాధిక

**నర్సంపేట ఆగష్టు 18మేజర్ (న్యూస్) సూర్య**

తన బస్సులో మర్చిపోయిన ఓ ప్రయాణికుడి రూ.10 వేల నగదును తిరిగి అట్టి ప్రయాణికుడికి అందజేసి నిజాయితీ చాటుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు నర్సంపేట డిపోకు చెందిన మహిళా కండక్టర్ సాపిత రాధిక. పూర్తి వివరాల్లోకి వెళితే...ఆర్టీసీ నర్సంపేట డిపోకు ఎక్స్ ప్రెస్ బస్సు ఆదివారం ఉదయం భద్రాచలం వెళ్ళింది. తిరిగి అదే రోజు సాయంత్రం హన్మకొండకు బయలుదేరింది. ఆ బస్సులో విధులు నిర్వహిస్తున్న మహిళా కండక్టర్, నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన సాపిత రాధిక తన బస్సులో ఒక ప్రయాణీకుడు సీట్లోనే మర్చిపోయిన బ్యాగును గుర్తించింది. ఆమె విధులు ముగించుకొని రాత్రి బస్సు దిగుచుండగా బ్యాగ్ ను తనిఖీ చేసి చూడగా... అందులో 10 వేల రూపాయల నగదు ఉండడం గమనించింది. వెంటనే ఇట్టి విషయాన్ని నిజాయితీగా ఆన్ డ్యూటీ లో ఉన్నటువంటి సెక్యూరిటీ కానిస్టేబుల్ పృధ్వీకి తెలియపరిచింది. బ్యాగ్ లో ఉన్నటువంటి ఆధార్ కార్డు ఆధారంగా నర్సంపేట ప్రాంతానికి చెందిన పుల్లూరి చక్రపాణిగా వారు గుర్తించారు. ఆధార్ కార్డు ద్వారా అతనికి సమాచారం అందించి... డీఎం కె. ప్రసూనలక్ష్మీ ఆదేశానుసారం సెక్యూరిటీ కానిస్టేబుల్ పృధ్వీ, కంట్రోలర్ మొగిళి ఆధ్వర్యంలో కండక్టర్ రాధిక ప్రయాణీకుడు పుల్లూరి చక్రపాణికి రూ. 10 వేల నగదును అందజేసి నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచింది. ఈ సందర్భంగా డీఎం ప్రసూనలక్ష్మీ రాధికను అభినందించారు.



## కాంస్య పతకంతో వాగ్దేవి విద్యార్థి యశ్వంత్ దాసరి ఘనత

**హనుమకొండ ఆగస్టు 18 :**



వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ శాఖ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యశ్వంత్ దాసరి మహారాష్ట్ర కొల్లాపూర్ లో జరిగిన ఐడీఎస్ఎస్సి జాతీయ స్థాయి ఎయిర్ పిస్టల్ షూటింగ్ పోటీలలో కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ విషయాన్ని కళాశాల ఎన్సీసీ అధికారి పవన్ తెలియజేసి, యశ్వంత్‌ను అభినందించారు. విద్యార్థి కృషి, పట్టుదల మరియు క్రీడాస్ఫూర్తి ఫలితంగా ఈ గౌరవాన్ని అందుకున్నాడని ఆయన ప్రశంసించారు. కళాశాల ప్రిన్సిపాల్ ,యాజమాన్యం, అధ్యాపకులు మరియు సహ విద్యార్థులు యశ్వంత్ విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తాం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి.



**సంగెం, ఆగస్టు 18 (మేజర్ న్యూస్ సూర్య):** ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, రానున్న స్థానిక ఎన్నికల్లో ఓడిపోతా మనే భయంతో సీఎం రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికలు ఆలస్యం చేస్తున్నాడని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని నల్లబెల్లి, బాలునాయక్ తండా, నార్లవాయి, ముమ్మిడివరం, మొండ్రాయి, గొల్లపల్లి, పల్లార్ గూడ, విఆర్ఎన్ తండా, పోచమ్మ తండా, వంజరపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు హాజరై ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో సర్పంచ్, ఎంపీటీసీల పదవీకాలం ముగిసి 20 నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలు అని చెప్పి ఒకటీ అమలు చేయకుండా అమలు కాని హామీలతో గద్దెనెక్కి ఇప్పుడు వాటిని విస్మరించారని అన్నారు. రైతుబంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, పింఛన్లు, స్కూటీలు, మహిళలకు 2500, ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సబ్సిడీ ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు. ఇప్పటికిప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోతారనే భయంతోనే ఎన్నికలు పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలంగాణలో గ్రామాల అభివృద్ధికి కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు మరోసారి గుర్తు చేయాలనీ అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పుడు యూరియా కోసం రైతులు ఇబ్బంది పడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బస్తా యూరియా కోసం రైతులకు కూపన్లు పెట్టి తిప్పలు పెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సమాయత్తమై, సమిష్టిగా పనిచేసి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మన సత్తా చాటాలని అన్నారు. కష్ట కాలంలో పార్టీని వదిలేసి వేరే పార్టీలో చేరిన వారిని తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని అన్నారు. కేసీఆర్ చేసిన రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు మరోసారి గుర్తు చేయాలి.ఃమండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ఇప్పుడు కూడా ప్రజలు సిద్ధంగా ఉన్నారని సారంగపాణి అన్నారు. తెలంగాణ సమాజం ఏవగించుకుంటున్నా సీఎం రేవంత్ రెడ్డి తీరు మారలేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ అమలు చేయడంలేదని అన్నారు. తెలంగాణ తొలిసీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలబెట్టారని అన్నారు. ఆరు గ్యారెంటీలు,420 హామీలను అమలు చేసే దమ్ము లేకనే కేసీఆర్ అక్కసుతో రేవంత్ రెడ్డి నిత్యం నోరు పారేసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రశ్నించే వారిపై బూటకపు కేసులు, అక్రమ నిర్బంధాలు అమలుచేస్తున్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓడిపోతామనే ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలైన రూ.2 లక్షల రుణమాఫీ,వడ్లకు బోనస్ ఏమైంది. రైతులకు బీమాసౌకర్యం కూడా కల్పించడం లేదని, పింఛన్ రూ.4వేలకు పెంపు, ఆడబిడ్డలకు స్కూటీలు, మహిళలకు రూ.2,500 హామీలు ఎటుపోయాయని ప్రశ్నించారు. రైతులను నట్టేట ముంచింది రేవంత్ ప్రభుత్వం అన్నారు. 20 నెలల కాలంలో 700 రైతులు ఆత్మహత్యలు చేసుకొని మృతిచెందారని, రైతుల ఉసురు రేవంత్ రెడ్డి కి తాకుతుందన్నారు. వ్యసాయానికి ఎరువులు అందివ్వలేని చేతగాని ప్రభుత్వమన్నారు. వీటన్నింటినీ ప్రజలు మర్చిపోవాలని బీసీ రిజర్వేషన్ అంశాన్ని పెద్దగా చేసి డ్రామాలు ఆడుతున్నారన్నారు. . కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, మండల సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, సమన్వయ కమిటీ సభ్యులు పూజారి గోవర్ధన్,కక్కెర్ల సదానందం,మన్సూర్ అలీ,యూత్ నాయకులు పెండ్లి పురుషోత్తం రెడ్డి,బొమ్మల శంకర్, పోశాల ప్రవీణ్,తోట ప్రభాకర్,ఆయా గ్రామాల మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**పెద్దవంగరజీ ఆగస్టు 18 (సూర్యా న్యూస్)**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పెద్దవంగర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వడ్డేకొత్తపల్లి గ్రామంలో ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బస్టాండ్ వద్ద కేకు కట్ చేసి బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా



బర్త్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో ప్రభంజనం సృష్టించిన మహా నాయకురాలు ఝాన్సీ రెడ్డి అని, పాలకుర్తి గడ్డపై పులిబిడ్డ లాగా వచ్చి ప్రజల మనసును గెలుచుకున్న మనసున్న మహా నేత ఝాన్సీ రెడ్డి అని అన్నారు. ఝాన్సీ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్ ప్రధాన కార్యదర్శి పోడిశెట్టి సైదులు, డైరెక్టర్లు ముత్యాల పూర్ణచందర్, గోపాల్ నాయక్, నాయకులు రవీందర్ రెడ్డి సీతారాం నాయక్, దాసరి శ్రీనివాస్, పన్నీరు వేణు,ముత్తినేని శ్రీనివాస్ మల్లికార్జున చారి, మల్లేష్, మండల యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, బండారు వెంకన్న, దంతాలపల్లి రవి, జాటోత్ వెంకన్న, ముత్తినేని వెంకన్న, మోహన్ రావు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన కవి సమ్మేళనం

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్ట్ 18):-**

శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి సందర్భంగా సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ గౌడ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం మనోజ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన 'బహుజన కవి సమ్మేళనం' నిర్వహించారు. తొలుత సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో కవులు కవితలను వినిపించారు. ఈ కవి సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా కవులు కళాకారుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ జి కృష్ణ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర, వారు చేసిన పోరాటం, పాపన్న కట్టిన కట్టడాలు మొదలగు అంశాల మీద ప్రసంగించారు. ఈ కవి సమ్మేళనంలో కవులు లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరా చారి, అయిలా సోమ నరసింహచారి, మాన్యపు భుజేందర్, పొట్టబత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్,అంకాల సోమయ్య, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ వేముల సదానందం,విజేందర్, రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి, ఆగస్టు 18(మేజర్ న్యూస్ సూర్య):**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ముల్కనూర్ లోని రేణుక ఎల్లమ్మ గుడి వద్ద గౌడ కులస్తులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బిజెపి నాయకులు మూల రాము గౌడ్ మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు.

## యూరియా కష్టాలు

**పాలకుర్తి ఆగస్ట్ 18 మేజర్ న్యూస్ (సూర్య)**



పాలకుర్తి లో రైతులకు యరియా కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు.పాలకుర్తి మండలంలో గ్రోమోర్ మరియు పాలకుర్తి కో-ఆపరేటివ్ సొసైటీలలో యూరియా బస్తాలు దొరకక రైతులు నానా కష్టాలు పడుతున్నారు. రైతుల యొక్క పంటలు సమృద్ధిగా పండాలంటే యూరియా కచ్చితంగా వాడాల్సిన పరిస్థితి ఉన్నది కాబట్టి యూరియా కోసం రోజంతా పడిగాపు కాసిన ఒక్క బస్తా కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందని, ఇలా అయితే మా పంటలు పండేది ఎలా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతుల యొక్క కష్టాలను ప్రభుత్వాధికారులు  అర్థం చేసుకొని వెంటనే రైతులకు సరిపడా యూరియా బస్తాలను తెప్పించాలని రైతులు కోరారు.

## 'ఆపరేషన్ కగార్' ను వెంటనే నిలిపివేయండి



**భీమదేవరపల్లి, ఆగస్టు 18(మేజర్ న్యూస్ సూర్య):**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను వెంటనే నిలిపివేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక జిల్లా కో కన్వీనర్ కొత్తూరు ఇంద్రసేన డిమాండ్ చేశారు. తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని నిలువరించేలా చొరవ చూపాలని కోరారు. ఈనెల 24న వరంగల్ లోని అంబేద్కర్ భవన్ లో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభ గోడపత్రికను మండలంలోని ముల్కనూరులో సోమవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఇంద్రసేన మాట్లాడుతూ ఆదివాసీల హత్యాకాండను నిరసిస్తూ ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి తక్షణమే పోలీస్ క్యాంపులను ఎత్తివేయాలన్నారు. ఆదివాసీల హక్కుల కోసం వరంగల్ లో తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు డ్యాగల సారయ్య, కోన భరత్, బొల్లంపల్లి రాజు, ఆదరి శ్రీనివాస్, తాళ్లపల్లి జగన్, ప్రభాకర్, శ్రీనివాస్, మురళి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కి వినతి పత్రం

**జనగామ టౌన్ ఆగస్టు 18 మేజర్ న్యూస్ సూర్య**

బీసీ సంక్షేమసంఘం జనగాం జిల్లా కమిటీ ఆధ్వర్యంలోజనగాం  పాలకుర్తి రహదారిలో  ఉన్న పటేల్ గూడెం వాగు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పెండింగ్  పనులను వెంటనే పూర్తి చేయాలని, దాదాపు ఇరవై రోజుల నుండి ఆర్టీసీ బస్సులు  నడవక కుందారం, కిష్టగూడెం చిటూరు ప్రజలు ప్రయాణికులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తక్షణమే నిర్మాణ పనులు చేపట్టి బస్ సర్వీస్ నడిపే విధంగా చూడాలని  కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో  బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి , తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి గాడి పెల్లి యాకన్న అమృతం వినయ్ కుమార్ గుగ్గిళ్ళ సోమరాజు మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సర్వాయిపాపన్న జయంతి వేడుకలు



**నెల్లికుదురు ఆగస్టు18 మేజర్ న్యూస్ (సూర్య)**

మొఘలుల అణిచివేతకుఎదురు తిరిగిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని స్థానిక గౌడసంఘం అధ్యక్షులు పెద్దగానినరసయ్య అన్నారు. సోమవారం మండలంలోని నరసింహులగూడెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్375 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించారు.అనంతరంనరసయ్య మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోఅత్యంత గౌరవనీయ స్థానాన్ని సంపాదించిన గొప్ప మహనీయుడని,జాతిగౌరవంకోసంజీవితాంతం పోరాడిన ప్రజానాయకుడు అని కొనియాడారు.మొఘలులపాలనలోప్రజలు ఎదుర్కొన్న అన్యాయపు పన్నులు,సామాజిక వివక్షతతో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలకు సర్వాయి పాపన్న ప్రజలను సమీకరించి తిరుగుబాటు జెండా ఎగరవేశారు అని అన్నారు. కులం,మతంఅనేభేదాభిప్రాయాలు లేకుండాప్రతి ఒక్కరికి గౌరవం లభించేలాఅనేక వర్గాల ప్రజలు ఆయన పాలనలో గౌరవాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తునికి కేదారిగౌడ్,పెద్ద గౌడ్ పొన్నం వెంకన్న, పిఎసిఎస్ డైరెక్టర్ తండనరసయ్య,మాజీ సర్పంచ్ పొన్నంనారాయణ,తండా నాగేశ్వరరావు, తీగలరామస్వామి,సత్యం, గౌడ కులస్తులు పొన్నం మహేష్,తీగల రవి, కక్కర్ల విశ్వనాథం,సుధాకర్,ఉమేష్,వీరేష్, శ్రీను,అజయ్ బాబు,తునికి నరేష్,పొన్నం యాకన్న,దబ్బరాల వెంకటయ్య, కారు పోతుల నరసయ్య,ఉప్పలయ్య,చిన్న నరసయ్యతదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి పోరాట పందాను పూరోగ మింప చేద్దాం.



**మహబూబాబాద్ ఆగస్టు 19 మేజర్ న్యూస్ (సూర్య)**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం, వరంగల్ జిల్లాల ఏరియా పరిధిలోని ముఖ్య కార్యకర్తల సదస్సు సోమవారం బయ్యారం మండల కేంద్రంలో కామ్రేడ్ బీ రాంసింగ్, కామ్రేడ్ ఎండి షరీఫుద్దీన్, గొగ్గేల పాపారావు ల అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ముఖ్య వక్తగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ అశోకన్న పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ చంద్రన్న పార్టీ నిర్మాణ సూత్రాలను ఉల్లంఘించి పార్టీ విచ్చిన్నకర చర్యలకు, వ్యక్తిగత నిర్ణయాలకు, విప్లవేతర పనులకు పాల్పడుతూ పార్టీ మనుగడకే ప్రమాదంగా మారాడన్నారు. పార్టీ కమిటీల ఫంక్షనింగ్ కు తగిన సమయం ఇవ్వలేని స్థితి ఏర్పడిందని,గత కొంతకాలంగా చంద్రన్న ఖమ్మం, వరంగల్, ఏరియా కమిటీ పరిధిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ కు, జిల్లా కార్యదర్శిలకు తెలియకుండా తిరుగుతూ పార్టీ విచ్చిన్నకర చర్యలకు పాల్పడుతూ ముఠా జనరల్ బాడీలు, ముఠా సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నాడని,పార్టీ నిర్మాణ సూత్రాలను పూర్తిగా చంద్రన్న ఉల్లంఘించాడన్నారు.పార్టీకి నేనే సుప్రీం, యావత్ పార్టీపై అథారిటీ నాదే అన్న విధంగా బహిరంగంగా తిరుగుతూ కమిటీలను, నాయకత్వాలను లెక్క చేయకపోవడం తన మాట వినని సభ్యులను పార్టీ కమిటీలనుండి సస్పెండ్ చేస్తూ వస్తున్నాడనీ,కంచే చేను మేసిన చందంగా కామ్రేడ్ పెద్ద చంద్రన్న వ్యవహార శైలి ఉందన్నారు. తనను విమర్శిస్తే కక్షపూరిత విధానాలకు పాల్పడుతూ పార్టీ మనుగడకే పెద్ద ప్రమాదకరంగా పెద్ద చంద్రన్న మారాడనీ తెలిపారు. కనురెప్ప కంటి పాపను కాటేసిన చందంగా పెద్ద చంద్రన్న మారిపోవడంతో పార్టీ నాయకత్వం పార్టీ శ్రేణులు గ్రహించి చంద్రన్నను నిలవేయడం జరిగిందన్నారు. అయినా చంద్రన్నలో ఎలాంటి మార్పు రాకపోవడంలో చంద్ర పుల్లారెడ్డి రూపొందించినా ప్రతిఘటన పోరాట పందాను పురోగమింప చేద్దాం అనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు.భారతదేశంలో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న విప్లవ కారుల మధ్య ఐక్యత అవసరం. గత ఆరు సంవత్సరాలుగా 4 విప్లవ సంస్థల మధ్యన ఐక్యత చర్చలు కొనసాగుతున్నాయన్నారు. కామ్రేడ్ ముక్తార్ పాషా బ్రతికి ఉన్న కాలం నుండి తన చొరవతో విప్లవకారుల ఐక్యత చర్చలు కొనసాగాయని, అయినా అన్నిటిని పక్కనపెట్టి ప్రజల సమస్యల పరిష్కారం కోసం, రాజ్యం విప్లవ కారులపై కొనసాగిస్తున్న హింసను ఎదుర్కోవడం కోసం ఈ దేశంలో నూతన సమ సమాజం రావడం కోసం విప్లవకారుల మధ్యన ఐక్యత అవసరం అనే అంశంపై ఐక్యత చర్చలు జరుగుతున్నాయి. కానీ ఈ ఐక్యత చర్చలు సజావుగా సాగకుండా, ముందుకు వెళ్లకుండా అవసరం లేని విషయాలను కామ్రేడ్ చంద్రన్న ముందుకు తీసుకొచ్చి విప్లవ కారుల ఐక్యత చర్చలు విఫలం చెందే విధంగా,అనేక ఆటంకాలు కలిగిస్తూ వస్తున్నాడన్నారు.

కామ్రేడ్ చంద్రన్న విప్లవ సంస్థల మధ్య ఐక్యత విషయంలో వ్యవహరిస్తున్న తీరును గమనిస్తే తనకు ఏమాత్రం కూడా చిత్తశుద్ధి లేదు అనేది ప్రజలకు అర్థమవుతుందన్నారు. విప్లవ సంస్థల మధ్య ఐక్యత చర్చల విషయంలో పార్టీని, ప్రజలను మభ్యపెట్టుకుంటూ, మోసం చేయకుంటూ కామ్రేడ్ చంద్రన్న వస్తున్నాడని, విప్లవ సంస్థల ఐక్యతకు మేము అనుకూలం ప్రస్తుతం దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై విప్లవ సంస్థలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది. కనుక విప్లవ సంస్థలు ఒక తాటిపై వచ్చి ఐక్యమై ప్రభుత్వం కొనసాగిస్తున్న రాజ్యంసకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆ వైపుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా తన వంతు కృషి చేస్తుందని కామ్రేడ్ అశోకన్న ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బానోతు ఊక్లా, ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోలూరి శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్.కె మదార్, కామ్రేడ్ ఆర్ ఎం కోటమ్మ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గొగ్గేల పాపారావు లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల, రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, కనుమంత రెడ్డి, భాస్కర్ రెడ్డి, పూనెం చిన్న లింగయ్య, కొండుమూరి వెంకన్న, వంగూరు వెంకన్న, నర్సిరెడ్డి, జిన్న కవిత, జవాజి బాలయ్య, జార్పుల రాంసింగ్, సుంకర బుజ్జయ్య, నారాయణ , శివనాయకు, జ్యోతి, ప్రశాంతి, శ్రీదేవి, రామచంద్రు, గణేష్, రాజేష్, పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, అరుణోదయ కళాకారులు తపాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు.

నర్సింహులపేట ఆగస్టు 18 సూర్యా మేజర్ న్యూస్.



బహుజనుల వీరత్వానికి దిక్సూచి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 375వ వేడుకలు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పెద్ద నాగారం గ్రామంలో ఘనంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు. పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన గ్రామ బహుజన కులాల నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ1650 ఆగస్టు 18 ఇప్పుడు ఉండబడిన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కిలా షాపూర్ ఒక బీద గౌడ కులంలో పుట్టి రాజరికం ఎవరి అబ్బ సొత్తు కాదని ప్రజలపై దొరలు చేస్తున్న అరాచకాలను మొగలులు చేస్తున్న దౌర్జన్యాలపై ప్రజా రక్షణే ధ్యేయంగా కిలా షాపూర్ లో కోట నిర్మించి సామాజిక మానవత్వం బహుజనులకు రాజ్యాధికారం కోసం అలుపెరగని పోరాటం చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. మూడున్నర శతాబ్దం క్రితమే సబ్బండ వర్గాలను ఏకం చేసి మొగలాయిలను గడగడలాడించిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపనా అని అన్నారు. మొగలాయిలపై పోరాటం చేసి వారిని చిత్తుచిత్తుగా ఓడించి గోల్కొండ కిలాను సొంతం చేసుకున్న ప్రపంచ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తూ బహుజన హక్కుల కోసం బహుజనులంత ఒక్కతాటిపై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ వివిధ గ్రామాల బహుజన నాయకులు,గౌడ సంఘం నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కష్టాలు



పెద్దవంగర, ఆగస్టు 18" (సూర్య న్యూస్)

పెద్దవంగరలో రైతులకు యూరియా కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. పెద్దవంగర మండలంలో గ్రోమోర్ మరియు కో-ఆపరేటివ్ సొసైటీలలో యూరియా బస్తాలు దొరకక రైతులు నానా కష్టాలు పడుతున్నారు. రైతుల యొక్క పంటలు సమృద్ధిగా పండాలంటే యూరియా కచ్చితంగా వాడాల్సిన పరిస్థితి ఉన్నది కాబట్టి యూరియా కోసం రోజంతా పడిగాపు కాసిన ఒక్క బస్తా కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందని, ఇలా అయితే మా పంటలు పండేది ఎలా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతుల యొక్క కష్టాలను ప్రభుత్వాధికారులు అర్థం చేసుకొని వెంటనే రైతులకు సరిపడా యూరియా బస్తాలను తెప్పించాలని రైతులు కోరారు.

## పిఆర్టియు టిఎస్ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

పెద్దవంగర, ఆగస్టు 18, (సూర్య న్యూస్)

పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ దగ్గర చేపట్టబోయే మహాధర్నా పోస్టర్ ను మండల విద్యాశాఖ అధికారి బుదారపు శ్రీనివాస్ ఆవిష్కరించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఆర్సి భవనం నందు మండల పిఆర్టియుటిఎస్ మండల శాఖ అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్ కుమార్ తో కలిసి ఎంఈఓ మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించిన సందర్భంగా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై సెప్టెంబర్ ఒకటో తారీఖున హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద పిఆర్టియుటీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్న కార్యక్రమంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ మండల ప్రధాన

# ఉపాధ్యాయులకు డిజిటల్ లిట్రసీ,ఏఐ పై శిక్షణ



మహబూబాబాద్ ఆగస్టు 18 మేజర్ న్యూస్ (సూర్య)

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల కు అధునాతనసాంకేతిక పద్ధతులలో విద్యాబోధన చేయుటకు ప్రభుత్వం నవీన పద్ధతులు ప్రవేశ పెడుతుంది. అందులో భాగంగా సాంకేతిక అక్షరాస్యత ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ ద్వారా విద్యా బోధన చేయుటకు రాష్ట్ర స్థాయిలో 5 గురు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబడినది. వారు జిల్లాలోని 60 కాంప్లెక్స్ పాఠశాలల నుండి ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున 120 మంది ఉపాధ్యాయులకు సోమవారం శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నూతన పద్ధతులను సమర్థవంతంగా పాఠశాలలలో ఉపయోగిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడవలెనని పేర్కొన్నారు. జిల్లా సైన్స్ ఆఫీసర్ బి. అప్పారావు మాట్లాడుతూ ఈనెలలో జరుగబోయే కాంప్లెక్స్ సమావేశాలలో ఇట్టి ట్రైనింగ్ వివరాలు ఉపాధ్యాయులకు వివరించి మన జిల్లాలోని విద్యార్థులు అందరు సాంకేతిక పరిజ్ఞానం లో నూతన టెక్నాలజీ ఉపయోగం లో మన విద్యార్థులను ముందుండేలా చూసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త అంశాలను ఉపయోగిస్తూ విద్యార్థులలో దాగివున్న సృజనత్మకతను వెలికితీయుటలో మీరంతా కృషి చేయాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం లో సంతోష్ ఏ ఎస్ సి.డి ఆర్ పి లుగా సంపత్, అశోక్ కుమార్, జగన్, యాదగిరి, విక్టోరియా పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 18):-

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సమావేశం జనగామ జిల్లా కార్యాలయంలో సోమవారం జిల్లా అధ్యక్షులు ఈర్రి అహల్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆశలత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్ గ్యారంటీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి గృహలక్ష్మి మహాలక్ష్మి గృహజ్యోతి వినసంపైన పేర్లతో పథకాలు పెట్టి ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు ఒక్కటి తప్ప మిగతావన్నీ ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు గ్యాస్ సబ్సిడీ రెండు మూడు నెలలు సబ్సిడీ వచ్చింది తర్వాత సబ్సిడీ రావడం లేదన్నారు మహిళలకు గృహినికి 2500 ఇస్తామని చెప్పి నేటికీ అది ఊసే లేదన్నారు వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు వితంతువులకు కొత్త పెన్షన్లు ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఏమైంది అన్నారు ఉచిత బస్సు సౌకర్యం పెట్టినందుకు మహిళలుగా సంతోషిస్తున్నాం కానీ బస్సులు పెంచకపోవడంతో బస్సుల్లో మహిళలు రద్దీ ఎక్కువ అవ్వడంతో ఘర్షణలు పడే కొట్టుకునే వీడియోలు తీసి మహిళలను కించపరిచే విధంగా హేళన చేసే విధంగా పరిస్థితి ఉందన్నారు కావున బస్సులు సంఖ్య పెంచి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కల్పించాలని అన్నారు హారులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆర్గారంటీలన్నీ సంపూర్ణంగా అమలు చేయాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు లేనిచో వచ్చే స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల్లో మహిళలు మిమ్మల్ని ఇంటికి పంపిస్తారని హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎండి షబానా జిల్లా కమిటీ సభ్యులు బండ రమాదేవి చింతల శ్రీలత మానేపల్లి నిర్మల కొండ వరలక్ష్మి కే మనీ శ్రీపతి మమత పరుష లక్ష్మి పాల్గొన్నారు




# పాపన్న స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని సాధిస్తాం

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు18):-

జనగామ జిల్లా? బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ జెరిపోతుల మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వ్యక్తి కాదని,బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఆయన పోరాట స్ఫూర్తిని,సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన నిబద్ధతను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.నాటి అణిచివేత పాలనను ధైర్యంగా ఎదిరించి,తన సైనిక బలంతో అప్పటి పాలకులను గడగడలాడించిన ధీరుడు పాపన్న అని కొనియాడారు.ఆయన త్యాగాలు,పోరాటాలు అజరామరమైనవని తెలిపారు.అనంతరం బిఎస్పీ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ ఎల్లప్పుడూ బహుజనుల హక్కుల కోసం పోరాడుతుందని,అణగారిన వర్గాల అభ్యున్నతే తమ లక్ష్యమని అన్నారు.పాపన్న స్ఫూర్తితో బహుజన రాజ్యం స్థాపన దిశగా ముందుకు సాగుతామని తెలియచేసారు.సమాజంలో అసమానతలు,అన్యాయాలను రూపుమాపి,అందరికీ సమాన అవకాశాలు లభించేలా తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.?ఈ కార్యక్రమంలో జిల్లా ఈసి మెంబెర్ తాండ్ర లావణ్య, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మబ్బు ఉదయ్,నాయకులు రాజశేఖర్,తాండ్ర సిద్ధులు,చిలుముల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## నాటు సారా స్థావరాలపై దాడులు

**దేవరుప్పుల ఆగస్టు 18 మేజర్ న్యూస్ (సూర్య):**



దేవరుప్పుల మండలాన్ని గుడుంబా రహిత మండలంగా చేసేందుకు మండలంలో గుడుంబా స్థావరాలపై గుడుంబా తయారు చేసే వారిపై నిఘా పెట్టి దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని ధరావత్ తండా గ్రామంలో గుడుంబా స్థావరాలపై ఎస్ఐ తమ సిబ్బందితో దాడులు నిర్వహించి సుమారు 250 లీటర్ల పానకం, 5 లీటర్ల గుడుంబాను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ధరావత్ తండా గ్రామానికి చెందిన ధారావత్ శాంతి భర్త నిమ్మ అనే మహిళ తన వ్యవసాయ భూమిలో నాటుసారా బట్టిని ధ్వంసం చేసి ఆమెపై కేసు నమోదు చేసి ఎక్సైజ్ శాఖ పోలీస్ వారికి అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ దాడులలో పోలీస్ సిబ్బంది యాకేష్ ప్రవీణ్ నరేష్ పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కూలిన ఇంటి గోడలు

**గూడూరు ఆగస్టు 18 మేజర్ న్యూస్ (సూర్య ):**



గత మూడు నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వెంగంపేట గ్రామపంచాయతీ పరిధిలోని వంగ ఐలమ్మ కుటుంబం రోడ్డును పడ్డది 30 సంవత్సరాల క్రితం కట్టుకున్న తన ఇల్లు గత వారం 10 రోజుల నుండి కురుస్తున్న తడిసి పూర్తిగా ఇంట్లోకి నీరు చేరి ఇంట్లోనే గోడలు కూలీ బురదమయంగా మారింది ఇంట్లోని వస్తువులన్నీ తడిసి ముద్దయ్యాయి తనకు ఇద్దరు కొడుకులు ఇద్దరు బిడ్డలు ఉన్నారు తనతో పాటు ఇద్దరు కూతుర్లు ఉంటున్నారని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ వాళ్లు ఇచ్చిన పరదా కింద తలదాచుకుంటున్నామని దయచేసి తమను అధికారులు ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు



## చివరి శ్రావణ సోమవారం ప్రత్యేక పూజలు.

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు18):-**

జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం మరియు పోలీస్ స్టేషన్ వద్దనున్న శివాలయంలో, చివరి శ్రావణ సోమవారం సందర్భంగా శివపార్వతులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 4 గంటల నుంచే భక్తులు భారీగా హాజరై, లింగాభిషేకానికి పంచామృతాలతో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను అయ్యగారు శివరాజు మరియు సాంబమూర్తి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



## ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**దేవరుప్పుల ఆగస్టు 18 మేజర్ న్యూస్ (సూర్య):**

రక్తదానం మహాదానమని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం దేవరుప్పుల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి రక్తదాతలను ప్రశంసించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం సంతోషకరమని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సురేష్ నాయక్ మాజీ మండల అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ ఎండి గులాం రసూల్ జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న నాయకులు రామ్ చంద్రు నాయక్ ఒడపల్లి రవి బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ దౌపాటి రవి జక్కుల గంగరాజు మాజీ ఎంపీటీసీ ఎండి జాకీర్ హుస్సేన్ పోతిరెడ్డి లీనారెడ్డి బానోతు మహేందర్ గుగులోతు రాజేందర్ నరేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య ఒడపల్లి పుల్లయ్య వంగ దశరథ తోటకూరి వెంకన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ దౌపాటి నరసింహులు సోషల్ మీడియా నాయకులు ప్రదీప్ అశోక్ సాత్విక్ కార్యకర్తలు మహిళలు తదితరులు తరలి వెళ్లారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఏఎంసీ చైర్మన్ నల్ల అండాలు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సురేష్ నాయక్ మాజీ మండల అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ ఎండి గులాం రసూల్ జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ రుద్రోజు భాస్కర్ చారి మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ డాక్టర్ మనోజ్ సూపర్వైజర్ సంపూర్ణ హెల్త్ అసిస్టెంట్ (మేల్) రామకృష్ణ ఏఎన్ఎం వసంత నాయకులు రామ్ చంద్రు నాయక్ ఒడపల్లి రవి బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ దౌపాటి రవి జక్కుల గంగరాజు మాజీ ఎంపీటీసీ ఎండి జాకీర్ హుస్సేన్ పోతిరెడ్డి లీనారెడ్డి బానోతు మహేందర్ గుగులోతు రాజేందర్ నరేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య ఒడపల్లి పుల్లయ్య వంగ దశరథ నల్ల యాదగిరి పల్లపు రవి కడారి అంజయ్య తోటకూరి వెంకన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ బానోత్ మహేందర్ నాయక్ దౌపాటి నరసింహులు సోషల్ మీడియా నాయకులు ప్రదీప్ అశోక్ సాత్విక్ కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**దేవరుప్పుల ఆగస్టు 18 మేజర్ న్యూస్ (సూర్య):**



దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని సీతారాంపురం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం గౌడ్. పెద్దమడూర్ గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కంటమహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించిన గౌడ కులస్తులు. కోలుకొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ కుమార్ గౌడ్. మండలంలోని వివిధ గ్రామాలలో వేరువేరుగా నిర్వహించిన జయంతి కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు. నిరంకుశపాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. సామాజిక, రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమాలల్లో పెద్దమడూర్ చిన్న గుంటి పెద్ద గుంటి పెద్దమనుషులు గౌడ కులస్తులు యువకులు పాల్గొన్నారు. సీతారాంపురం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బస్వ వెంకన్న గౌడ్ గౌడ కుల పెద్దలు బస్వ రమేష్ బస్వ సోమన్న సోమయ్య తూర్పునూరు వెంకటయ్య పెద్ది భాస్కర్ శ్రీను జహంగీర్ రామచంద్రు పలుసం మల్లయ్య నరసయ్య మహమ్మద్ యాకూబ్ పాషా యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

